30,31 తేదీల్లో మద్యం దుకాణాలు మూసివేత

ప్రజాశక్తి-విజయనగరం

పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 30,31 తేదీల్లో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని రకాల మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు జిల్లా ప్రొబేషన్, ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాథుడు ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పండుగ జరిగే ఈ రెండు రోజులూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ మద్యం దుఖానాలు, బార్లు, కల్లు దుఖాణాలను తెరవకూడదని తెలిపారు.

విద్యుత్‌ఛార్జీల భారంతో విజయనగరం జిల్లాలోనూ, రాష్ట్ర వ్యాప్తంగా ఫెర్రో పరిశ్రమలు కుదేలయ్యాయి. ఆర్థిక ఇబ్బందులతో కొన్ని ఇప్పటికే మూతపడగా, మరికొన్ని ఒడిదుడుకుల మధ్య నడుస్తున్నాయి. ఒక్క విజయనగరం జిల్లాలో మూతపడ్డ పరిశ్రమల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2వేల కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి. మిగిలినవి మూతపడితే ఇబ్బందులు పడే కార్మిక కుటుంబాల సంఖ్య మరింతగా పెరుగుతుంది. ఈనేపథ్యంలో ఇటు కార్మికులు, అటు యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం లేకపోవడం గమనార్హం. విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా ఈనెల 19న సిపిఎం ఆధ్వర్యాన విజయనగరంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నారు.

మూతపడిన ఇంపెక్స్ పరిశ్రమ

విద్యుత్తు ఛార్జీల భారంతో కుదేలైన 'ఫెర్రో'

- ఉపాధి కోల్పోయిన వేలాది కుటుంబాలు
- చలించని ప్రభుత్వం
- విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా రేపు సిపిఎం రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

జిల్లాలో గరివిడి, గుర్ల, మెరకముడిదాం, బొబ్బిలి, కొత్తవలస ప్రాంతాల్లో 21 వరకు ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు ఉండేవి. వీటిలో చాలా కాలం క్రితమే మూడు మూతపడ్డాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి విద్యుత్ ఛార్జీలు పెంచడంతో భారాన్ని తట్టుకోలేక బొబ్బిలిలో ఉన్న సిరి ఫెర్రో, యోన, ఇంపెక్స్, గరివిడిలో ఉన్న ఆంధ్రా ఫెర్రో సహా మొత్తం 10 పరిశ్రమలు మూతపడ్డాయి. గరివిడి ఫేకర్‌లో ఉత్పత్తి తగ్గించడం వల్ల ఒకే ఒక్క ఫర్నేచర్ నడుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి. ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణం. ఫెర్రో క్రోమ్ ఉత్పత్తిలో విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఛార్జీలు పెంచితే అనివార్యంగా వాటి మనుగడ భారమౌతుంది. వైసిపి అధికారంలోకి రాకముందు యూనిట్ విద్యుత్తు రూ.4.95కు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ కింద మరో 5పైసలు కలిపి.. యూనిట్ రూ.5కే ఇచ్చేవారు. ఛార్జీలు భారంగా మారడంతో విద్యుత్తు రాయితీల కోసం యాజమాన్యాలు చాలా ఏళ్లుగా ప్రభుత్వానికి విజ్ఞాపనలు చేస్తూనే ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో విద్యుత్ రాయితీలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఛార్జీలు మరింతగా పెంచింది. పరిశ్రమలకు ప్రస్తుతం సరఫరా చేస్తున్న ధరపై అదనంగా యూనిట్‌కి రూ.3 చొప్పున పెంచారని యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. టన్ను ఉత్పత్తిపై అదనంగా రూ.10 వేల వరకు భారం పడుతుందని చెబుతున్నాయి. నెలకు రూ.2కోట్ల వరకు అదనపు బిల్లు వస్తోందని బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లోని ఒక ఫెర్రో పెద్ద పరిశ్రమ యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు. తమకు రూ.30లక్షల నుంచి రూ.50లక్షల వరకు అదనపు ఛార్జీలు వస్తున్నాయని చిన్న పరిశ్రమల యజమానులు చెబుతున్నారు. మిగిలిన యాజమాన్యాలు కూడా అత్యంత క్లిష్టమైన పరిస్థితుల నడుమ నడుపుతున్నామని, ఇదే పరిస్థితి కొనసాగితే ఎన్నాళ్లో నడపలేమని చెబుతున్నాయి. దీనికితోడు అంతర్జాతీయంగా నెలకున్న పోటీవల్ల స్టీల్ తయారీకి అవసరమయ్యే ఫెర్రో సిలికాన్, మాంగనీస్ వంటి ఉత్పత్తులకు తగిన ధర పలకడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫెర్రో పరిశ్రమలను మూసివేసేందుకు ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమల అసోసియేషన్ కూడా ప్రభుత్వానికి అనేక సార్లు సమస్యను విన్నవించింది. మరోవైపు కార్మికులు సిఐటియు ఆధ్వర్యాన ఆగస్టు 1న విజయనగరం కేంద్రంగా ఫెర్రో ఎల్లాయిస్ కార్మికుల సదస్సు చేపట్టిన సంగతి తెలిసిందే. తాజాగా విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన విజయనగరంలో గురువారం సదస్సు నిర్వహిస్తున్నారు.

ఒపిఎస్ సాధనకు

19 నుంచి నిరవధిక దీక్షలు

20న తాలూకా కేంద్రాల్లో దీక్షలు ● గోడ పత్రికను ఆవిష్కరించిన యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీ పెన్షన్ విధానం (జిపిఎస్) కు బదులుగా సిపిఎస్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1కు ముందు నియామక ప్రక్రియ పూర్తయిన ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ కలెక్టరేట్ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఈనెల 19 నుంచి నిరవధిక నిరాహార దీక్షలు చేయునున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్ చంద్ర పట్నాయక్, జెఎవిఆర్‌కె ఈశ్వరరావు తెలిపారు. మంగళవారం యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు దీక్షలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఎటువంటి కంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానమే ఉద్యోగులు అందరికీ శ్రేయస్కరమని అన్నారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి ఒపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ను అనుసరించి 2004 ముందు నియామక ప్రక్రియ పూర్తయిన వారికి ఒపిఎస్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎటువంటి హామీ ఇవ్వకుండానే రాజస్తాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు, హామీ ఇచ్చి ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాలలో ఒపిఎస్ అమలుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కేంద్రం నుంచి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన కేంద్రంతో పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈనెల 18 నుండి రాష్ట్ర కేంద్రంలోను, 19 నుండి జిల్లా కేంద్రం విజయనగరంలోను, 20వ తేదీ నుంచి ఎస్.కోట, గజపతినగరం నెల్లిమర్ల, బొబ్బిలి, చీపురుపల్లి, రాజాం తాలూకా కేంద్రాల్లోను నిరవధిక దీక్షలు ప్రారంభిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు డి.రాము, కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కె.ప్రసాదరావు, ఎన్.సత్యనారాయణ, సిహెచ్ తిరుపతినాయుడు, జిల్లా సిపిఎస్ కన్వీనర్ పి. రాంప్రసాద్ పాల్గొన్నారు.

దీక్షల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

గంజాయి రవాణాపై కఠిన చర్యలు : డిఐజి

ప్రజాశక్తి- శృంగవరపుకోట, విజయనగరం

గంజాయి రవాణా నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని విశాఖ రేంజ్ డిఐజి హరికృష్ణ తెలిపారు. మంగళవారం శృంగవరపుకోట పోలీస్ స్టేషన్‌ను, విజయనగరంలో ట్రాఫిక్ స్టేషన్‌ను పరిశీలించారు. ఎస్.కోటలో విలేకర్లతో మాట్లాడారు. బొడ్డవర చెక్ పోస్ట్ కు సమీపంలో చిలకల గడ్డ వద్ద ఒక గుర్తింపు లేని రహదారి గుండా గంజాయి రవాణా సాగుతుందని విలేకర్లు చెప్పగా సిఐ బాల సూర్యారావుని వివరాలు అడిగి తెలుసుకుని అక్కడ కూడా భద్రత ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో ఆకతాయిల ఈవ్ టీజింగ్, బైక్ రేసింగ్, అర్ధరాత్రి 12గంటల వరకు యువత రోడ్లపై తిరగడం వంటి అంశాలపై ప్రశ్నించగా వెంటనే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిఐని ఆదేశించారు కార్యక్రమంలో ఎస్ కోట, ఎల్ కోట, జామి, వేపాడ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలుపాల్గొన్నారు.

విజయనగరంలో డిఐజి మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని, ఓవరు లోడు వాహనాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలన్నారు. సిడిఫైల్స పనితీరును, స్టేషన్ ప్రాంగణాన్నిపరిశీలించారు. ఎఎస్పి అస్మాఫర్హీన్, డిఎస్పి విశ్వనాథ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సుందరయ్య

ఆర్‌టిసి అవుట్ సోర్సింగ్ కార్మికులకు

థర్డ్‌పార్టీ విధానాన్ని రద్దు చేయాలి

వచ్చేనెల 19న జోనల్‌స్థాయి సదస్సు

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఆర్‌టిసిలో పనిచేస్తున్న వివిధ తరగతి ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్‌టిసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.రాములు డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. మంగళవారం ఆర్‌టిసి కాంప్లెక్సు సమీపాన యుటిఎఫ్ కార్యాలయంలో ఆర్‌టిసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ ఆర్‌టిసి సంఘాలతో అనేక దఫాలుగా చర్చించి ఉద్యోగ భద్రత కోసం రూపొందించిన 1/2019 సర్క్యులర్ ను విధిగా అమలు చేసేలా కిందిస్థాయి అధికారులకు నిర్దిష్ట మైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసిలో అసంఘటిత కార్మికులుగా వున్న 16వేల మంది ఔట్ సోర్సింగ్ కార్మికులు, అద్దె బస్సు డ్రైవర్లు, ఆన్ కాల్ డ్రైవర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం, టైం స్కేలు అమలు చేయాలని, అద్దె బస్సు డ్రైవర్లకు ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ పథకాలను, వారాంతపు సెలవులను విధిగా అమలు చేయాలన్నారు. టైం స్కేల్ అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు, నవంబర్ 19న విజయనగరంలో జోనల్ స్థాయి ఆర్‌టిసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సదస్సును జరపాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్లు యూనియన్ అధ్యక్షులు ఎ.జగన్మోహన్‌రావు తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ పాల్గొన్నారు.

ఉత్సవాల్లో అదనపు ఆకర్షణలు

- నగరంలో అఖిల భారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన
- బొంకులదిబ్బ వద్ద సురభి నాటకాలు
- వేదికలను పరిశీలించిన కలెక్టర్, జెసి

ప్రజాశక్తి-విజయనగరం

ప్రతి ఏటా జరిగే కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది విజయనగరం ఉత్సవాలకు రెండు అదనపు ఆకర్షణలు తోడైనట్లు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడించారు. అక్టోబరు 29, 30 తేదీల్లో విజయనగరం ఉత్సవాలు ఈ ప్రాంత చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని కళ్లకు కట్టేలా ప్రదర్శించేందుకు అన్నివిధాలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. విజయనగర ఉత్సవాల నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించే నిమిత్తం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అదనపు ఎస్‌పితో కలసి ఉత్సవాల వేదికలను సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవాల సందర్భంగా అఖిల భారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శనను విజయనగరంలో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అక్టోబరు 28 నుంచి నవంబరు 8వ తేదీ వరకు పది రోజులపాటు స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద వున్న మాన్సాస్ మైదానంలో జరిగే ఈ ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుంచి 200 స్టాల్స్‌ను డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేయనున్నాయని చెప్పారు. ఉత్సవాలను సందర్శించే వారికి ఈ ప్రదర్శన ఒక గొప్ప షాపింగ్ అనుభూతిని కలగిస్తుందన్నారు.

దీంతోపాటు కోట సమీపంలోని బొంకులదిబ్బ వద్ద సురభి నాటకాల ప్రదర్శన 29 నుంచి 31 వరకు మూడురోజుల పాటు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. 29న నగరంలోని అమ్మవారి ఆలయం నుంచి గురజాడ కళాక్షేత్రం వరకు నిర్వహించే కళాబృందాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రదర్శన అనంతరం ప్రారంభోత్సవ కార్యక్రమం గురజాడ కళాక్షేత్రంలో జరుగుతుందన్నారు. నగరంలోని తొమ్మిది వేదికల్లో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గత ఏడాది సాహితీ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన శ్రీమన్నార్ రాజగోపాలస్వామి ఆలయంలో జరగాల్సిన కార్యక్రమాలను లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌నకు మార్పు చేశామన్నారు. అయోధ్య మైదానంలో 30వ తేదీ రాత్రి మెగా మ్యూజికల్ నైట్, అదే రోజు సాయంత్రం పెట్ షో నిర్వహిస్తామన్నారు. సంగీత, నృత్య కళాశాలలో ఫల పుష్ప ప్రదర్శన, లయన్స్ కమ్యూనిటీ హాలులో జానపద, మార్షల్ ఆర్ట్స్ కళారూపాల ప్రదర్శన, గురజాడ కళాక్షేత్రంలో నాటికల ప్రదర్శన, ఆనందగజపతి ఆడిటోరియంలో స్థానిక కళాకారులచే శాస్త్రీయ సంగీత, నత్య కార్యక్రమాల ప్రదర్శన వుంటాయన్నారు. కోటలో ఈ ఏడాది పాఠశాల విద్యార్థులతో పాటు కళాశాల విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేస్తూ విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామన్నారు.రాజీవ్ స్టేడియంలో ఈనెల 26 నుంచే ఐదు రోజులపాటు క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. పర్యటనలో కార్పొరేషన్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, మెప్మా పీడీ సుధాకర్, డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ్ చక్రవర్తి, ఇపిడిసిఎల్. ఎస్ఇ, అదనపు ఎస్పి, సిపిఒ బాలాజీ, ఎస్‌డిసిలు వెంకటేశ్వరరావు, సుదర్శన దొర, పద్మలత, పశుసంవర్ధక శాఖ జెడి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందగజపతి ఆడిటోరియంను పరిశీలిస్తున్న కలెక్టర్

నెలాఖరులోగా బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి-విజయనగరం

ఈనెలాఖరులోగా ఎస్‌సి, ఎస్‌టి కులాల బ్యాక్ లాగ్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సోషల్ వెల్ఫేర్ డిడికి ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ఈనెల 25లోగా ఖాళీల వివరాలను, రోస్టర్ పాయింట్లను, పోస్టుల విద్యార్హతలను తదితర సమాచారాన్ని అందించాలని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలోకలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ అనధికార సభ్యుల విజ్ఞప్తి మేరకు బ్యాక్ లాగ్ పోస్టుల నియామకానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఖాళీగా నున్న తలయారీ పోస్టుల ను నియమించాలని సభ్యులు కోరగా నోటిఫికేషన్ జారీకి వివరాలను సేకరించాలని డిఆర్‌ఒ అనితకు సూచించారు. గజపతినగరం మండలం కొత్త బగ్గాం శ్మశాన వాటిక సిసి రోడ్ చంపావతి పరివాహిక ప్రదేశం అయినందున వర్షాలకు కొట్టుకుపోయిందని రోడ్ వేయించాలని కలెక్టర్‌కు సభ్యులు రెట్టంగి గోపాల్ కోరారు. రహదారి కోసం గడప గడపకు కార్యక్రమం లో ప్రతిపాదనలు పెట్టాలని ఎంపిడిఒ కు కలెక్టర్ సూచించారు. అదనపు ఎస్.పి అస్మా ఫర్హీన్ మాట్లాడుతూ జూన్ నుండి నేటి వరకు జిల్లాలో రెండు ఎస్‌టి కేసులు, 22 ఎస్‌సి కేసులు మొత్తం 24 కేసులకు గాను 24,25,000 రూపాయల పరిహారాన్ని అందించినట్లు తెలిపారు. సమావేశం లో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవిన్యూ అధికారి అనిత, సోషల్ వెల్ఫేర్ డి డి దయానంద్ జిల్లా అధికారులు, కమిటీ అనధికార సభ్యులు పాల్గొన్నారు.

ఓపెన్‌స్కూలు దరఖాస్తు గడువు 31వరకు పెంపు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

ఎపి ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో ధరఖాస్తు చేసుకునేందుకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 31వరు గడువు పొడిగించినట్లు డిఇఒ బి.లింగేశ్వరరెడ్డి తెలిపారు. అర్హత గల అభ్యర్థులు వెంటనే www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని, దగ్గరలోగల ఓపెన్ స్కూల్ సెంటరుకు వెళ్లి ఒరిజినల్ సర్టిఫికేట్ లు సమర్పించి తరువాత ఫీజు చెల్లించి ప్రవేశం పొందాలని తెలిపారు. పదో తరగతిలో ప్రవేశానికి విద్యార్థులకు 31-08-2023 నాటికి 14ఏళ్ల వయసు ఉండాలని, అడ్మిషన్లకు రికార్డ్‌షీటు లేదా టిసితో పాటు అభ్యర్థి ఆధార్‌కార్డు, బ్యాంకుఅకౌంట్, తండ్రి/తల్లిఆధార్‌కార్డు, కులధ్రువీకరణ పత్రాలు ఉండాలని తెలిపారు. ఎటువంటి విద్యార్హత లేకున్నా జనన ధ్రువీకరణపత్రంతో పాటు స్వీయ ధ్రువీకరణతో నేరుగా అడ్మిషన్ పొందవచ్చునని పేర్కొన్నారు. ఇంటర్‌లో ప్రవేశానికి పదోతరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు.టెన్త్ పాస్ సర్టిఫికేట్ తో పాటు అభ్యర్థి ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్, తండ్రి/తల్లిఆధార్‌కార్డు, కులధ్రువీకరణ పత్రాలు పొందుపరచాలని తెలిపారు.

బొడ్డల హౌస్ అరెస్టు

ప్రజాశక్తి-విజయనగరంకోట

టిడిపి విజయనగరం మండల అధ్యక్షులు బొడ్డల నర్సింగరావును రూరల్ పోలీసులు మంగళవారం హౌస్ అరెస్టు చేశారు. ఎటువంటి కారణమూ లేకుండా గృహనిర్బంధం చేయడం పట్ల టిడిపి నాయకులు మండిపడ్డారు.మంగళవారం వేకువ జామున నర్సింగరావు ఇంటికి ద్వారపూడి వెళ్లిన పోలీసులు అతన్ని హౌస్ అరెస్టు చేస్తున్నట్లు తెలిపారు. తమ పై అధికారుల సూచనల మేరకు హౌస్ అరెస్టు చేసినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు సతీమణి పురందీశ్వరిని పరామర్శించేందుకు బిసి నాయకులు రాజమండ్రి వెళ్తారన్న సమాచారంతో నర్సింగరావును నిర్బంధించినట్లు తెలిసింది. 10గంటల సమయంలో పోలీసులు అక్కడి నుంచి వెనుదిరిగారు.

ఖోఖో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 20 నుంచి 22 వరకు చిత్తూరు జిల్లాలో జూనియర్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలు జరుగనున్నాయి. ఆ పోటీల్లో పాల్గొనే విజయనగరం బాల, బాలికల జట్లకు క్రీడా దుస్తులు పంపిణీ కార్యక్రమం మంగళవారం కస్పా స్కూల్లో జరిగింది. బాలుర జట్టుకు ఎపి పోలీస్ జట్టు సభ్యులు, బాలికల జట్టుకు కిలపర్తి లోహిత్ దుస్తులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శంకర్రావు, ట్రస్ట్ కార్యదర్శి రంగారావు, ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపాల్, కోశాధికారి మల్లిఖార్జున్, ఉపాధ్యక్షులు రామారావు, కమల్ నాభ రావు, బాలకృష్ణ, రమణమూర్తి , శ్రీను, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆకులకట్ట గిరిజనులకు న్యాయం చేయాలి

డిఎఫ్‌ఒ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

బాడంగి మండలం ఆకులకట్ట అటవీ ప్రాంతంలో ఉన్న గిరినజనులకు రక్షణ కల్పించాలని, వారి నివాసాలను ధ్వంసం చేసిన అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం బాడంగి మండల నాయకులు ఎ.సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అటవీ శాఖ కార్యాలయం ఎదుట గిరిజనులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకులకట్ట ప్రాంతంలో అనేక గిరిజన కుటుంబాలు జీవిస్తున్నాయని అన్నారు. నాలుగు నెలలు క్రితం నివాసాలు కోసం వేసుకున్న పాకలను అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేసి అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. అదే ప్రాంతంలో అటవీ భూమిని కొంతమంది గిరిజనేతర పెత్తందార్లు సాగు చేసుకుంటున్నప్పటికీ వారి పై ఎటువంటి చర్యలు అటవీ శాఖ అధికారులు తీసుకోవడం లేదన్నారు. అమాయకులైన గిరిజనులపై దౌర్జన్యం చేసి దాడి చేయడం,పాకలు తొలగించడం అన్యాయమన్నారు. గిరిజనులను ప్రతి రోజు బెదిరింపులకు పాల్పడుతున్న అటవీ శాఖ అధికారులు నుంచి రక్షణ కల్పించాలని కోరారు. ధర్నా లో గిరిజన నాయకులు కామయ్య, గిరిజనులు పాల్గొన్నారు.

ధర్నాచేస్తున్న గిరిజనులు

ఎపిఆర్‌ఒ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-విజయనగరం

ఎపిఆర్‌ఒగా నారాయణరావు జిల్లాలో చేసిన సేవలు ప్రశంసనీయమని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్ అన్నారు. డివిజనల్ పిఆర్‌ఒగా ఉద్యోగోన్నతి పొంది, విశాఖపట్నం బదిలీ అయిన నారాయణ రావును జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్‌ఒ రమేష్ మాట్లాడుతూ, నారాయణరావు జిల్లాలో చేసిన సేవలను కొనియాడారు. చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు నిర్వహించే నారాయణరావు బదిలీ కావడం జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు. ఉద్యోగంలో చేరిన అతి తక్కువ కాలంలోనే డివిజనల్ పిఆర్‌ఓగా ప్రమోషన్ పొందిన నారాయణరావు, మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డిఇఇ ఎస్‌వి రమణ, డివిజనల్ పిఆర్‌ఒ ఎస్.జానకమ్మ, జెఆర్‌ఇ మల్లేశ్వర్రావు, పిఆర్‌ఒ మజ్జి వాసుదేవరావు, ఎఇ శ్రీలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రభుదాస్, టైపిస్టు వెంకటరావు, పబ్లిసిటీ అసిస్టెంట్ సత్యనారాయణ, ఫొటో గ్రాఫర్ మురళి, టెక్నీషియన్ మాధవ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాబోయే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు.మంగళవారం నగరంలోని 12వ డివిజన్‌లో ఇంటింటికీ జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి , ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని, జనసేన పార్టీ రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలనపై పవనకల్యాణ్ మొదటి నుంచి పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఈ దుర్మార్గపు పాలన అంతమవు తుందన్నారు.నగరంలో సుందరీకరణ పేరుతో నిధులు దోచుకుంటున్నారని ఆరోపించారు. టిడిపి నాయకులు గొలగాన సురేంద్ర, ఇప్పిలి రామారావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.జనసేన నాయకులు కొర్నాన శ్రీకాంత్ , కొయ్యాన లక్ష్మణ యాదవ్, కె.సాయి తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవలో చురుకైన పాత్ర పోషించాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సమాజ సేవలో ఛాంబర్స్ యూత్ వింగ్ చురుకైన పాత్రను పోషించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో జరిగిన యూత్ వింగ్ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అధ్యక్షులుగా గుడిస కార్తీక్, కార్యదర్శిగా కేదారిశెట్టి వెంకన్న బాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ సంపాదిస్తున్న కొంత మొత్తంలో సమాజానికి కొంత ఖర్చు చేయాల న్నారు. కరోనా సమయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు అందించిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేనివని గుర్తు చేశారు. కార్యక్రమంలో యూత్ వింగ్ అధ్యక్షుడు కార్తీక్, కాపుగంటి ప్రకాష్, ప్రత్యేక ఆహ్వానితులు ఎం.ఆదిశంకర్, రంజిత రెడ్డి, నాగేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

3వ డివిజన్‌లో గడప గడపకు

నగరంలోని 3వ డివిజన్ పరిధిలోని ఫుల్‌బాగ్‌లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజాపాలన పట్ల ప్రజాస్పందనను అడిగి తెలుసుకున్నారు. రహదారులో గోతులకు వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేయించాలని అధికారులకు ఆదేశించారు. ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, స్థానిక కార్పొరేటర్ వజ్రపు సత్య గౌరి, వైసిపి నాయకుడు మెండా రమణ, జోనల్ ఇన్చార్జి ముచ్చు శ్రీనివాసరావు, నాలుగో డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న కోలగట్ల వీరభద్రస్వామి

పైడితల్లమ్మ చల్లదనం కార్యక్రమంలో కోలగట్ల

పైడితల్లి అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా స్థానిక లంక వీధిలో నిర్వహించిన చల్లదన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వైసిపి డివిజన్ అధ్యక్షుడు దత్తి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పైడితల్లమ్మకు చల్లదనం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పైడితల్లమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ చల్లా పుష్ప, వైసీపీ నాయకులు ముల్లు త్రినాథ్, దత్తి అజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ జకీర్ హుస్సేన్, పల్లి సన్యాసిరావు పాల్గొన్నారు.

మిస్టర్ ఆంధ్ర బాడీబిల్డింగ్ పోటీల్లో జిల్లాకు పతకాలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విశాఖ పట్నంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీబిల్డింగ్ పోటీల్లో జిల్లాకు పతకాల పంట పండింది. 50 కేజీల విభాగంలో బి.కార్తికేయ 4 వ స్థానం, 60 కేజీల విభాగంలో కె.కిరణ్ 6వ స్థానం, 55 కేజీల విభాగంలో రాజేష్ 5వ స్థానం, 80 కేజీల విభాగంలో వి.రమేష్ 2వ స్థానం, డి.రమణకు 5వ స్థానం దక్కింది. విజేతలను జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి శంకరరావు, కోరాడ శ్రీనివాసరావు అభినందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, VIZIANAGARAM
I.P. 15/2023

Between:
Gogada Ramakrishna ......Petitioner
And:
Maddula Srirama Murthy and others ....Respondents

PUBLIC LEGAL NOTICE

Please take notice, the petitioner in the above I.P filed before the Hon'ble Senior Civil Judge's Court, Vizianagaram. The above matter is posted to **20.10.2023** for appearance of the respondents herein, whose names are mentioned below without fail, failing which the Hon'ble Court will take appropriate decision against you.

1) Maddula Srirammurthy, S/o late Venkata ramana, Aged 45 years, Hindu, Business, R/o Santhagowrampeta Village, S.Kota Mandal, Vizianagaram District, Cell No.9912427297.
2) Jagarapu Appa Rao, S/o late Satyam, Aged 32 years, Hindu, rest ditto, Cell No.9346012356
3) Modi Demudu, S/o Suryanarayana, Aged 32 years, rest ditto, Cell No.9951973263.
4) Gollu Ganesh, S/o Demudu, Aged 45 years, Cultivation, rest ditto, Cell No.8179096685
5) Gogada Yerrinaidu, S/o Sanyasayya, Aged 40 years, Hindu, rest ditto, Cell No.9505870604
6) Gogada Kanthamma, W/o late Sanyasayya, Aged 60 years, rest ditto.
7) Pasila Jyothi, W/o Appala Naidu, Aged 45, R/o Kotarupalli Village, Gantyada Mandal, Vizianagaram District, Cell No.7093859119
8) Gogada Nageswara Rao, S/o Demudu, Aged 65 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.944194445.
9) Gogada Demudunaidu, S/o Appa Rao, Aged 32 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.7729091746.
10) Lagudu Venkata Rao, S/o late Appala Naidu, Aged 58 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.8179744860.
11) Gogada Kumari, W/o late Jagannadham, Aged 50 years, Santhagowrammapeta Village, S.Kota Mandal.
12) Sabbavarapu VisweswaraRao, S/o Pydithalli, Aged 30 years, Navy Employee, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.8500979251
13) Jagarapu Peda Suryanarayana, S/o late Simhadri, Aged 62 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.9492452042.
14) Jagarapu Chinna Suryanarayana, S/o late Simhadri, Aged 60 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.9052701536
15) Gogada Laxmi, W/o Krishna, Aged 45 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.9949995992.
16) Gogada Sanyasi Naidu, S/o late Mutyalu, Aged 48 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.8106229393
17) Gogada Prasad, S/o Sanyasi Naidu, Aged 45 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.9502968595.
18) Gogada Appalasuryanarayana, S/o Suryanarayana, Aged 59 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.9298052495.
19) Bodabadala Kalyani, W/o Demudubabu, Age 35 years, Gullipalli Village, K.Kotapadu Mandal, Visakhapatnam District, Cell No.8500012380.
20) Singampalli Kishore, S/o Sanyasi Naidu, Aged 40 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Vizianagaram District, Cell No.9494776924.
21) Singampalli Srinu, S/o Suridemudu, Aged 31 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.9346610207.
22) Gogada Jyothi, W/o Muralikrishna, Aged 32 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.781607121.
23) Koduru Subba Rao, S/o Demudu, Aged 40 years, Santhagowrammapeta Village, S.Kota Mandal.
24) Uppala Demullu, S/o Venkataramana, Aged 60 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.9896887050.
25) Singampalli Satyavathi, D/o late China Krishna Swamy, Aged 58 years, Santhagowrammapeta Village, S.Kota Mandal.
26) Singampalli Nookamma, W/o Narsinga Rao, Aged 55 years, Santhagowrammapeta Village, S.Kota Mandal, Cell No.8978237454.
27) Gorle Sridevi, W/o Atchimnaidu, Aged 55 years, J.D.Valasa Village, Jami Mandal, Vizianagaram District, Cell No.7893928116.
28) M.Bairagi Babu, S/o Jagannadha Rao, Aged 79 years, Godukommu Village, Jami Mandal, Vizianagaram District, Cell No.9492929274.
29) Beela Appala Satyanarayana, S/o not known, Aged 48 years, Alamanda Village, Jami Mandal, Vizianagaram district, Cell No.9908943160.
30) Bandaru Ramakrishna, S/o Demudu, Aged 42 years, rest ditto, Cell No.9441215670.
31) Lagudu Ramakrishna, S/o Demudu, Aged 52 years, Babu Convent, rest ditto, Cell No.9951673522.
32) Lagudu Sanyasi Naidu, S/o Pentayya, Aged 47 years, Kirana Shop, rest ditto, Cell No.9848061568.
33) Rongali Appala Naidu, S/o not known, Aged 47 years, Chakali Veedhi, rest ditto, Cell No.9505976674.
34) Singampalli Suridemudamma, W/o Venkata Rao, Aged 48 years, Sirikipalem, Jami Mandal, Vizianagaram District, Cell No.6305015340.
35) Kilaparthi Yerrinaidu, S/o Appalanaidu, Aged 50 years, Jamadevipeta Village, L.Kota Mandal, Vizianagaram District, Cell No.7842388050.
36) Chappa Krishna, S/o not known, Aged 57 years, Pollanki Village, Gantyada Mandal, Vizianagaram District, Cell No.9908667271.
37) Immandi Appalaraju, S/o not known, Aged 48 years, Gangubudi Village, L.Kota Mandal, Vizianagaram District, Cell No.9441969298.
38) Siriki Rama Rao, S/o Suryanarayana, Aged 58 years, Srinivasa Colony, S.Kota Village and Mandal, Vizianagaram District, Cell No.9490623649.
39) Srinadhu Kalyani, W/o Viswanadham, Conductor, Aged 49 years, Main Road, Near One way Traffic, S.Kota Village and Mandal, Vizianagaram District, Cell No.8519935717.
40) Polisetty Laxmi, W/o Pandu Ranga, Seethampeta Junction, Pothanapalli Post, S.Kota Mandal, Vizianagaram District, Cell No.7382955582.
41) Reddy Sarojini, W/o Bangaru Naidu, Aged 45 years, Santhagowrampeta Village, S.Kota Mandal, Vizianagaram District, Cell No.7658977861.
42) Gogada Nagamani, W/o Sankara Rao, Aged 38 years, Santhagowrampeta Village, S.Kota Mandal, Cell No.9533962523.
43) Boni Venkata Rao, S/o Kannayya, Aged 48 years, Meraka Village, Jami Mandal, Vizianagaram District. Cell No.7382403136, 6281994278.
44) Pasala Mani, W/o Jagannadham, Aged 35 years, Santhagowrampeta Village, Cell No.8340857131.
45) Polavarapu Venkata Rao, S/o Appalaraju, Aged 58 years, Santhagowrampeta Village, S.Kota Mandal, Cell No.8187849485.
46) Sureddy Venkata Rao, S/o Appalanaidu, Aged 38 years, Jami Village and Mandal, Vizianagaram District, Cell No.9182147107.
47) Bandaru Madhusudhana Rao, S/o late Satyanarayana, Aged 45 years, C/o Punyagiri Junior College, S.Kota Village and Mandal, Cell No.9515156679.
48) Yalla Yerrayyamma, W/o Demudu, Aged 50 years, Santhagowrampeta Village, S.Kota Mandal, Vizianagaram District, Cell No.9502241023.
49) Dogga Pydamnaidu, S/o late Sanyasi Naidu, Aged 52 years, Doggapeta, Santhagowrampeta Village, S.Kota Mandal, Vizianagaram District, Cell No.9949864282.
50) Gollu Nagesh, S/o Demudu, Aged 35 years, Santhagowrampeta Village, S.Kota Mandal, Vizianagaram District, Cell No.7095230419.
51) Gogada Kumari, W/o Yerrinaidu, Aged 45 years, Santhagowrampeta Village, S.Kota Mandal, Vizianagaram District.
52) Bhumireddi Sattibabu, S/o not known, Aged 35 years, Santhagowrampeta Village, S.Kota Mandal, Vizianagaram District.

Vizianagaram
Dt: 17.10.2023

Sri. A.Srinivasa Rao,
Advocate,
Matam Veedhi, Vizianagaram

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
E.P: 22/2022 O.S: 259/2014

మత్స లక్ష్మణ .....డిక్రీ హోల్డర్
పంపాన లక్ష్మి వగైరా ...జడ్జ్‌మెంట్ డెటార్లు

జడ్జ్‌మెంట్ డెటార్ నెం.4 పంపాన ఈశ్వరరావు, వయస్సు 27 సం॥లు, తండ్రి గుంపస్వామి, మురుగ కాలనీ, ముగడ గ్రామం, బాడంగి మండలం, విజయనగరం జిల్లా.
జడ్జ్‌మెంట్ డెటార్ నెం.5. పంపాన భవాని, వయస్సు 26 సం॥లు, డాటర్ ఆఫ్ గుంపస్వామి, - డిటో -
జడ్జ్‌మెంట్ డెటార్ నెం.6. పంపాన రామారావు వయస్సు 57 సం॥లు, తండ్రి జేయి భైరాగి, - డిటో -
జడ్జ్‌మెంట్ డెటార్ నెం.7. పంపాన శ్రీకాంత్ వయస్సు 26 సం॥, తండ్రి రామారావు - డిటో -
జడ్జ్‌మెంట్ డెటార్ నెం.8. పంపాన భువన చందర్ వయస్సు 24 సం. తండ్రి రామారావు - డిటో -

పై నెంబర్ అసాములలో మీరు హాజరు అగుటకు **తే31.10.2023**దిన వాయిదా అయి ఉన్నది. ఆ దినమున మీరు కోర్టు వారి యెదుట **ఉ॥10.30కు**.లకు స్వయముగా గాని, అధీకృత ఏజెంట్ ద్వారా కాని హాజరై మీ వాదన ను తెలియ జేయగలరు. లేని యెడల మీ పరోక్షమున పై నెంబర్ అమలు పరిపాలించబడును.

// శ్రీ కోర్టు వారి ఆదేశముంతో //

టి. పాణిగ్రాహి,
బొబ్బిలి.. డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది,
17.10.2023 బొబ్బిలి, విజయనగరం జిల్లా

ప్రకటన

నా క్లయింటు అనగా విజయనగరం, తోటపాలెం, నాయుడు కాలనీ వాస్తవ్యులు శ్రీ పట్నాయకుని రవీంద్ర కుమార్ S/o late P.S.S. అప్పారావు, నాకు యిచ్చిన భోగట్టా ననుసరించి, జారీచేయు బహిరంగ ప్రకటన ఏ మనగా:

తేది 2/10/2023న నా క్లయింటు విజయనగరం ఆర్టీసి కాంప్లెక్స్ సమీపంలో బస్సు ప్రయాణం చేయుచుండగా, తనయొక్క ఇంటి క్రయ దస్తావేజు అనగా నెం.4059/2002 తేది 28/8/2002 గల ఒరిజినల్ క్రయ దస్తావేజును పోగొట్టుకొని ఉన్నారు. ఈ విషయం తెలియజేస్తూ శ్రీ విజయనగరం 1 టౌన్ పోలీసు హౌస్ ఆఫీసర్ వారికి కూడా రిపోర్ట్ ఇచ్చియున్నాము. కావున పైన పేర్కొన్న సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవ్వరికైనా లభ్యమైనట్లైన, ఈ దిగువ ఫోన్ నంబర్‌కు సంప్రదించి, అందజేయవలసిందిగా ఆశిస్తూ...

విధేయుడు
P. వేణు గోపాలరావు
న్యాయవాది
Cell No.9440345161
బాలాజీనగర్, విజయనగరం-3

మహారాజశ్రీ విజయనగరం అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S. 53 of 2018 IA 222 of 2020

Between:
శ్రీమతి కట్టమూరి శ్రీలక్ష్మి ......వాది-పిటీషనరు
And :
చెన్నమల్ల లక్ష్మీనారాయణ(died)వగైరా..ప్రతివాది-రెస్పాండెంట్లు/ప్రతివాది
To
2. చెన్నమల్ల కాంతమ్మ భర్త లేటు లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
3. చెన్నమల్ల నాగరాజు, తండ్రి లేటు లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
4. చెన్నమల్ల ఈశ్వరరావు, తండ్రి లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
5. చెన్నమల్ల ప్రసాదరావు, తండ్రి లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
6. చెన్నమల్ల గణపతి, తండ్రి లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
7. శ్రీమతి కొంకిపూడి విమల భర్త వెంకటరమణ, కొంగవానిపాలెం, బొబ్బిలి, విజయనగరం.

పై నెంబరు దావాలో చెన్నమల్ల లక్ష్మీనారాయణ గారు కాలము చేసియున్నందున వారి వారసులను దావాలో చేర్చవలసిన కోరుచూ నెంబరు IA 224/2020 పిటీషను దాఖలు చేయబడినది. పై నెంబరు పిటీషను దాఖలు చేయుచున్నారు. సదరు పిటీషను **తే 31-10-2023**దిన వాయిదా ఉన్నది. కావున సదరు దినమున **ఉదయము 10-30 గంటలకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, వకీలు ద్వారాగాని హాజరు కావలెననియు లేనియెడల మీ గైర్హాజరుతో తీర్మానించబడును.

పిలా శేషాద్రి
వాది తరపు అడ్వకేట్
విజయనగరం

మహారాజశ్రీ విజయనగరం అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S. 53 of 2018 IA 223 of 2020

Between:
శ్రీమతి కట్టమూరి శ్రీ లక్ష్మి ......వాది-పిటీషనరు
And :
చెన్నమల్ల లక్ష్మీనారాయణ (died) వగైరా..ప్రతివాది-రెస్పాండెంట్లు/ప్రతివాది
To
2. చెన్నమల్ల కాంతమ్మ భర్త లేటు లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
3. చెన్నమల్ల నాగరాజు, తండ్రి లేటు లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
4. చెన్నమల్ల ఈశ్వరరావు, తండ్రి లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
5. చెన్నమల్ల ప్రసాదరావు, తండ్రి లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
6. చెన్నమల్ల గణపతి, తండ్రి లక్ష్మీనారాయణ, దావాలవీధి, బొబ్బిలి, విజయనగరం జిల్లా.
7. శ్రీమతి కొంకిపూడి విమల భర్త వెంకటరమణ, కొంగవానిపాలెం, బొబ్బిలి, విజయనగరం.

పై నెంబరు దావాలో చెన్నమల్ల లక్ష్మీనారాయణ గారు కాలము చేసియున్నందున వారి వారసులను దావాలో చేర్చవలసిన కోరుచూ నెంబరు IA 224/2020 పిటీషను దాఖలు చేయబడినది. Abatement ను Setaside చేయవలసిన కోరుతూ పై నెంబరు పిటీషను దాఖలు చేయుచున్నారు. సదరు పిటీషను **తే 31-10-2023**దిన వాయిదా ఉన్నది. కావున సదరు దినమున **ఉదయము 10-30 గంటలకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, వకీలు ద్వారాగాని హాజరు కావలెననియు లేనియెడల మీ గైర్హాజరుతో తీర్మానించబడును.

పిలా శేషాద్రి
వాది తరపు అడ్వకేట్
విజయనగరం

సింగుబాబు ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

దివంగత మాజీ జెడ్‌పిటిసి సింగుబాబు ఆశయ సాధనకు కృషి చేయాలని బొబ్బిలి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి బేబీనాయన, విజయనగరం పార్లమెంటు టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. మంగళవారం కొండవెలగాడలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జెడ్‌పిటిసి దివంగత దంతులూరి శంకర సీతారామరాజు (సింగు బాబు) 73వ జయంతి వేడుకలు కుటుంబ సభ్యులు దంతులూరి అజయ్‌బాబు, ఆర్యవర్మ, గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. సింగుబాబు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగుబాబు లేని లోటుని పూడ్చలేనిదని గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం కాకుండా పదవి కాంక్ష లేకుండా మండలం అభివృద్ధికి పాటు పడిన వ్యక్తని కొనియాడారు. అజాత శత్రువుగా సింగు బాబు అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కాగా శిబిరంలో 110 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఐవిపి రాజు, టిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు, ఇచ్ఛాపురం పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్, చీపురుపల్లి నియోజకవర్గం మాజీ ఇంఛార్జి కె.త్రిమూర్తుల రాజు, డెంకాడ, నెల్లిమర్ల, భోగాపురం టిడిపి మండల అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు, కడగల ఆనంద్ కుమార్, కర్రోతు సత్యనారాయణ, పతివాడ అప్పలనాయుడు, కలిదిండి పాణీరాజు, అధికార ప్రతినిధి గేదల రాజారావు, పతివాడ శివరామ విద్య సాగర్ నాయుడు, విమల రాణి, లెంక అప్పలనాయుడు, రాజప్పన్న, అవనాపు సత్యనారాయణ, నల్లం శ్రీను, కాళ్ళ రాజశేఖర్, మొయిద సీతం నాయుడు, కొండ వెలగాడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సింగుబాబు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సురక్షతో అందరికీ వైద్యసేవలు : ఎమ్మెల్యే

బొండపల్లి : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందరికీ సేవ చేసే అదృష్టంగా భావించాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చల్ల చలంనాయుడు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్యసమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రభుత్వం అంత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు. గృహనిర్మాణ శాఖ చర్చలో మాట్లాడుతూ ప్రాంభం కాని గృహాలను రద్దు చేయడం ద్వారా కొత్త వారికి అవకాశం వస్తుందని, ప్రాదాన్యత ప్రకారం గృహాలు ముందుగా ప్రారంబించిన వారికి అవకాశం ఇవ్వాలని ఎఇ రామరాజుకి స్పష్టం చేశారు. ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల గ్రామంలో తాగు నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆ గ్రామ సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు సభ దృష్టికి తీసుకు వచ్చారు. అర్హత కలిగిన సుమారు 23 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయలేదని సర్పంచ్ శ్రీనివాసరావు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య దృష్టికి తీసుకువెళ్ళారు. ఇంటి పట్టాలు విషయమై విచారణ జరిపి వెంటనే మంజూరు చేయాలని తహాశీల్దారు డి.ఎంజిఎస్ ప్రసాదరావును ఎమ్మెల్యే బొత్స ఆదేశించారు. ఇళ్ళ పట్టాలు కోసం దరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత గ్రామాలలో ప్రభుత్వ స్థలం లేకపోతే వేరే చోట ఇళ్ళ పట్టాలు మంజూరు చేస్తామని ఆయన స్పష్టం చేసారు. తొలుత ఆరోగ్య శాఖ చర్చలో గొట్లాం పిఎసిఎస్ అధ్యక్షుడు మహంతి రమణ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడం ద్వారా ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

నాయుడును గెలిపించుకోండి

వేపాడ: గతంలో చేసిన పొరపాటును మళ్లీ చేయకుండా ఈ సారి సత్యంనాయుడును సర్పంచ్‌గా గెలిపించుకోవాలని జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ప్రజలను కోరారు. మండలంలోని వీలుపర్తిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ మాట్లాడుతూ సత్యం నాయుడును ఎన్నుకుంటే జెడ్‌పి నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి సహకరిస్తామన్నారు. అలాగే మరోసారి సిఎం జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ 275 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముగింపు సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభను సజావుగా నిర్వహించిన మాజీ సర్పంచ్ గోగాడ సత్యం నాయుడుకు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రఘురాజు, డిసిసిబి చైర్మన్ చినరామనాయుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు. ఎంపిపి సత్యవంతుడు, వైసిపి మండల అధ్యక్షుడు జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, నెట్ కాప్ డైరెక్టర్ పద్మావతి, వెలమ సంఘం అధ్యక్షుడు నెక్కల నాయుడుబాబు, నాయకులు బీలసతీష్, చిరంజీవి, బుద్ధ అప్పలనాయుడు, సర్పంచులు పాల్గొన్నారు.

ఫుట్ బాల్ విజేత జట్టుకు అభినందనలు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ఇటీవల కొమ్మాదిలో జరిగిన పోటీల్లో ఫుట్ బాల్ విజేతగా నిలిచిన జొన్నగుడ్డి జట్టును సెంచూరియన్ విశ్వ విద్యాలయం డిప్యూటీ రిజిస్ట్రార్ అండ్ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ మంగళవారం అభినందించారు. జొన్నగుడ్డి జట్టు విజేతగా, విజ్జు ఫౌండేషన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కెప్టెన్ వై.చంద్ర శేఖర్ మాట్లాడుతూ జట్టు సభ్యుల కృషితో విజయం సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో పి.సతీష్, వై.కుమార్, వై.మురళి, ఎస్.మనోజ్, వై.ప్రతాప్, వై.ధర్మ, వై.ఈశ్వరరావు, ఎం.విజ్జు, పొడుగు నవీన్, ఎస్.మౌళి తదితరులు పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం చేయాలి

బాడంగి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను, చేస్తున్న అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలిసేలా ప్రతి సచివాలయ పరిధిలో ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నవంబర్ 1వ తేదీ నుంచి నిర్వహించబోయే ఎపికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్య కర్తలకు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలిసి ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. సిఎం ప్రజలకు ఏం చేశారో, గతంలో చంద్రబాబు హామీలు ఇచ్చి నెరవేర్చని అంశాలను ప్రజలకు తెలిసేలా వివరించాలన్నారు. 2024లో మళ్లీ వైసిపి జెండా ఎగరవేసి విజయకేతనం మోగించాలని ప్రజలను కోరారు.

చర్యలు తీసుకోవాలి

శృంగవరపు కోట: సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ సభ్యులు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవి, కే.రమేష్‌లు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రకటించిన సెలవులను, నిబంధనలను బేఖాతరు చేస్తూ సెలవులలో తరగతులు నిర్వహిస్తున్నారని, వీటి వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవు తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాల లపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవా లని కోరారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ చరణ్, హర్ష పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

గుర్ల : మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న వరి పంటను మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విటి రామారావు పరిశీలించారు. గరిడ, చోడవరం గ్రామాలలో వరి పంటను ఆయన పరిశీలించారు. నీటి ఎద్దడిని తట్టుకొనేందుకు మల్టీకే ద్రావణాన్ని పిచికారీ చెయ్యాలని రైతులకు సూచించారు. దీని వల్ల 10 నుంచి 15 రోజుల వరకు నీటి ఎద్దడిని తట్టుకొనే అవకాశం ఉందన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం ప్రస్తుతానికి 200 ఎకరాలలో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. మరో 15 రోజులు వరకు వర్షాలు కురవకపోతే మండలంలో 1500 ఎకరాల పైనే వరి పంటకు నష్టం వాటిల్లుతుందని ప్రాథమికంగా అంచనాకు వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మండలంలో 9,920 ఎకరాలలో వరిసాగు చేసినట్లు తెలిపారు. వర్షభావ పరిస్థితులు వల్ల మొక్కజొన్న పంట దిగుబడి తగ్గిపోయిందని ఎఒ తిరుపతి రావు తెలిపారు.

పథకాల పై అవగాహన

నెల్లిమర్ల: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించాలని నగర పంచాయతీ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్ సూచించారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై వార్డు, సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ పథకాల అమలలో నవంబర్ 1వ తేదీ నుండి అన్నీ సచివాలయాల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, మెప్మా సిఎంఎం డి.గోవిందరావు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

15రోజులుగా కానరాని కార్యదర్శి

ప్రజాశక్తి- భోగాపురం

మండలంలోని దల్లిపేట పంచాయితీ కార్యదర్శి కోన రమేష్ గత 15 రోజులు నుంచి విధులకు హాజరు కాడంలేదు. కనీసం ఫోనుకి కూడా ఆందుబాటులో లేకపోవడంతో ఆ పంచాయతీలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో ఆయనకు మెమో జారీ చేశారు. కార్యదర్శి ఈ నెల 3వ తేదీ నుంచి విధులకు హాజరుకావడం లేదు. దీనితో గూడెపువలస సచివాలయం పరిధిలో దల్లిపేట పంచాయతీ ఉండడంతో అక్కడ కార్యదర్శి ఈ విషయాన్ని ఎంపిడిఒ అప్పలనాయుడుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన కార్యదర్శికి వాట్సప్ ద్వారా మెమో పంపించారు. జిల్లా పంచాయతీ కార్యాలయానికి కూడా విధులకు హాజరుకావడం లేదని సమాచారం ఇచ్చినట్లు ఎంపిడిఒ తెలిపారు. కనీసం సమాచారం లేకుండా ఇన్ని రోజులు ఎక్కడుంటున్నాడో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ఫోనుకు కూడా అందుబాటులో లేకపోవడంతో అధికారుల్లో కూడా అలజడి నెలకొంది. ఆర్థికపరమైన లావాదేవీలు కారణంగా ఈయన ఎవరికి అందుబాటులో లేకుండా వెళ్లిపోయినట్లు అధికారులు, పంచాయితీలోని ప్రజలు భావిస్తున్నారు. అక్కడ ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరో కార్యదర్శికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పినట్లు ఎంపిడిఒ ఆయన తెలిపారు.

మా పొట్ట కొట్టొద్దు

ప్రజాశక్తి- దత్తిరాజేరు

గొర్రెలు, మేకలు పెంపకమే జీవనాధారంగా జీవిస్తున్న కుటుంబాల పొట్ట కొట్టొద్దని చిన్న చామలపల్లి గ్రామ యాదవ కుటుంబాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణ భూ సేకరణ ప్రక్రియ నిలిపివేయాలని కోరుతూ ఇటీవల కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆర్‌డిఒ శేష శైలజ, ఇంఛార్జి తహశీల్దార్ రమేష్‌తో కలిసి చిన్న చామలపల్లి గ్రామాన్ని సందర్శించి స్థానిక యాదవ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తమ గ్రామానికి అనుకొని కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణం చేపడితే తమ కుటుంబాలు గ్రామాన్ని విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని ఆర్‌డిఒ తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ సంఘం సహాయ ప్రధాన కార్యదర్శి రాకోటి రాములు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే రిలే నిరాహార దీక్షలు చేపడతామని పలువురు యాదవ కుటుంబ సభ్యులు హెచ్చరించారు.

27న బస్సు యాత్ర

గజపతినగరం: సిఎం జగన్మోహన్‌రెడ్డి తన బస్సు యాత్రలో భాగంగా ఈనెల 27న గజపతినగరం రానున్నట్లు ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆ రోజు సాయంత్రం 4 గంటలకు గజపతినగరం జంక్షన్‌లో గల మెంటాడ రోడ్డులో బస్సు యాత్ర బహిరంగ సభ నిర్వహించనుమన్నారు. ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఇందులో భాగంగా ఈనెల 19న గొట్లాం సత్య ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం చేపడుతున్నామన్నారు. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర కన్వీనర్ వైవి సుబ్బారెడ్డి హాజరుకానున్నారని, వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీలు పాల్గొంటారని వెల్లడించారు. మరో ఆరు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్తేజ పరిచే చర్యలలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, జిల్లా క్రికెటర్ సంఘం కార్యదర్శి నారాయణ మూర్తి రాజు, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, ఎంపిపిలు పీరుబండి హైమావతి, చల్ల చల్లంనాయుడు పాల్గొన్నారు.

విద్యుత్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

బొబ్బిలి: విజయనగరం కెఎల్ పురం ప్రజా సంఘాల కార్యాలయంలో బుధ, గురువారాలు విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, మండల కార్యదర్శి ఎస్.గోపాలం కోరారు. రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను మంగళవారం సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, విద్యుత్ సంస్కరణలను ఆపాలని కోరుతూ విజయనగరంలో జరగనున్న సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

నిర్మాణాలు పరిశీలన

భోగాపురం: జిల్లాపరిషత్ సిఇఒ రాజ్‌కుమార్ మండలంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను మంగళవారం పరిశీలించారు. ముందుగా భోగాపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, రామచంద్రపేట పంచాయతీలో న్యాయస్థానం స్టేతో నిలిచిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపిడిఒ అప్పలనాయుడు ఉన్నారు.

ఎల్.కోట తహాశీల్దార్‌గా కల్యాణచక్రవర్తి

లక్కవరపుకోట: మండల తహాశీల్దార్‌గా కల్యాణచక్రవర్తి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఆదిబాబు అనారోగ్యం కారణంగా దీర్ఘ కాలం సెలవు పెట్టుకోవడంతో కలెక్టర్ కార్యాలయం నుంచి కల్యాణ చక్రవర్తి ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ పరంగా ఉన్న సమస్యలను అందరి సహాయ సహకారాలతో పరిష్కార దిశగా ప్రయత్నిస్తామన్నారు.

రోడ్లు బాగు చేయండి

ప్రజాశక్తి- బొబ్బిలి

బొబ్బిలి-తెర్లాం రోడ్డు బాగు చేయాలని కోరుతూ మంగళవారం జనసేన ఆధ్వర్యంలో కారాడ వద్ద గోతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి మాట్లాడుతూ పారాది వంతెన పాడైపోవడంతో భారీ వాహనాలను బాడంగి, తెర్లాం మండలాలు మీదుగా మళ్లించడం వల్ల ఆయా రోడ్లు పాడైపోయి రోడ్లపై పెద్దపెద్ద గోతులు ఏర్పడుతున్నాయన్నారు. పాడైపోయిన రోడ్లను బాగు చేయాలని డిమాండ్ చేశారు. పారాది నూతన వంతెన పనులు ప్రారంభించి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన బొబ్బిలి, తెర్లాం మండల అధ్యక్షులు ఎస్.గంగాధర్, ఎం.రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యక్షులుగా పాపయ్యరాజు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంటుగా విశాఖపట్నం రీజియన్ నుండి వైఎం సిహెచ్ పాపయ్యరాజు ఎన్నికయ్యారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్న పాపయ్యరాజును ఎపి మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా మంగళవారం ఎన్నుకున్నారు. ఈ నెల 15న భీమవరంలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో పాపయ్యరాజు ఎన్నిక కావడంతో నగర పంచాయతీ సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

నిర్మాణం పూర్తి చేయండి

జామి : మండల కేంద్రంలోని జామి-2 గ్రామ సచివాలయ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.ఉమాపరమేశ్వరి మంగళ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ భవన నిర్మాణం దాదాపుగా పూర్తియిందని మిగిలిన పనులు చేపట్టి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలగాడ సచివాలయం భవనాన్ని సందర్శించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. బిల్లులు చెల్లింపులలో ఎటువంటి జాప్యం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు

మద్య నిషేధంపై మాటతప్పిన సిఎం చిత్రపటానికి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ ఆధ్వర్యంలో మద్యంతో అభిషేకం చేశారు. - వేపాడ

నేరాలు ఘోరాలు

ఇద్దరు మున్సిపల్ సిబ్బందికి జైలు

విజయనగరం: 2016లో కొత్తగా నిర్మించుకున్న ఇంటికి పన్ను విధింపునకు బాధితుడి నుంచి రూ.10వేలు లంచం తీసుకున్న కేసులో విజయనగరం మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పసుపురెడ్డి ఈశ్వరరావు, బిల్ కలెక్టర్ దుప్పలపూడి వెంకటేశ్వరరావుకు విశాఖ ఎసిబి కోర్టు మంగళవారం జైలు శిక్ష విధించింది. ఈశ్వరరావుకు మూడేళ్ల జైలు, రూ.10వేలు జరిమానా, వెంకటేశ్వరరావుకు ఆరు నెలల జైలు శిక్ష రూ.5వేలు జరిమానా విధించింది.

అత్యాచారం కేసులో 23ఏళ్లు జైలు శిక్ష

బొబ్బిలి: బాలికపై అత్యాచారం కేసులో యువకుడు గిరడ లక్ష్మణ అలియాస్ చిన్నకు జైలు శిక్ష పడిందని డిఎస్‌పి పి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2019 జూన్ 17న పెంట గ్రామంలో అదే గ్రామంలో నివసిస్తున్న ఒక బాలికపై లక్ష్మణ అత్యాచారానికి పాల్పడ్డారు. అప్పటిలో ఎఎస్‌పి గౌతమిశాలి కేసు నమోదు చేసి కోర్టులో సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టి నేరాన్ని రుజువు చేయడంతో యువకుడుకి 23 సంవత్సరాల 6 నెలలు జైలుశిక్ష విధిస్తూ విజయనగరం స్పెషల్ ఫోక్సో న్యాయస్థానం న్యాయవాది కె.నాగమణి తీర్పు చెప్పినట్లు చెప్పారు.

రెండు ట్రాక్టర్లు పట్టివేత

భోగాపురం: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్.ఐ ఈ. రామకృష్ణ మంగళవారం తెలిపారు. పూసపాటిరేగ మండల పరిధిలోన ఒక ట్రాక్టరు, భోగాపురం మండల పరిధిలో మరో ట్రాక్టరును పట్టుకున్నామని పట్టుబడిన ఆయా ట్రాక్టర్లను సంబంధిత పోలిస్టేషన్లకు అప్పజెప్పామన్నారు.

మద్యం సీసాలతో ఇద్దరు అరెస్టు

బొబ్బిలి: మండలంలోని పెంట గ్రామానికి చెందిన బి.శ్రీనివాసరావు, అప్పయ్యపేటకు చెందిన బి.రామకృష్ణ మద్యం అమ్ముతుండగా దాడి చేసి పట్టుకున్నామని ఎస్ఇబి సిఐ జైభీమ్ తెలిపారు. ఇద్దరు నుంచి 14 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. **విజయనగరం:** విజయనగరం కార్పొరేషన్ పరిధిలో పాల్ నగర్ జంక్షన్ వద్ద ఒక వ్యక్తిని మద్యం సీసాలతో పట్టుకొని, అతని వద్ద నుండి 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఇబి సిఐ బి. మధుకుమార్ తెలిపారు.

గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి - వేపాడ

గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సింగరాయి గ్రామంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ నిరుజోగి వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష శిబిరంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డిసిసిబి చైర్మన్ వి.వి.చినరామ నాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపిపి డి.సత్య వంతుడు, **బాడంగి** :మండలంలోని డొంకినవలస సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్యం సురక్ష కార్యక్రమంలో గజరాయని వలస ఎంపిటిసి, రాష్ట్ర టిడిపి ఎస్‌టి సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా నిధులు కేటాయించాలని కోరారు. **కొత్తవలస:** మండలంలోని రామలింగాపురంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవి, వైసిపి మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, మేలాస్త్రి అప్పారావు, పిఎస్ఎన్ పాత్రుడు, స్టేట్ డైరెక్టర్ దమ్ము రమణ, సర్పంచ్ నెక్కల గౌరీ నాయుడు పాల్గొన్నారు. **వంగర:** మండలంలోని మద్ది వలసలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపిపి సురేష్ ముఖర్జీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి ఐజక్, ఎంపిడిఒ శశిభూషణరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **డెంకాడ:** మండలంలోని గొలగాం సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రారంభించారు. అనంతరం డి.తాళ్లవలస గ్రామదేవత బంగారమ్మ తల్లిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మి నాయుడు, తహశీల్దార్ పి ఆదిలక్ష్మి, సర్పంచులు బూర్లె అప్పలనాయుడు, రమణరాజు, ఈశ్వరరావు పాల్గొన్నారు. **బొబ్బిలి :** పట్టణంలోని మంగళవారం 5,6 వార్డులలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు. **బొబ్బిలి రూరల్:** కమ్మవలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లా వసుంధర, పాల్గొన్నారు. **శృంగవరపుకోట:** మండలంలోని వెంకటరమణ పేట సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంగళవారం సందర్శించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న వృద్ధుడుకు కళ్లజోడును అందించారు. స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, పిఎసిఎస్ చైర్మన్ సాధుబాబు, మండల జెసిఎస్ ఇంచార్జ్ వాకాడ సతీష్, వెంకటరమణ పేట సర్పంచ్ మంచిన శివ కోటి పాల్గొన్నారు.